# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర భావితరాలకు ఆదర్శం

**భవిష్యత్తు పోరాటాల కోసమే వారోత్సవాలు**
**సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి**
**పోరాటాల వారోత్సవాల సభలో భాగం హేమంత్ రావు**




**షణ్ముఖ వెలుగు తిమలాయపాలెం ప్రతినిధి సెప్టెంబరు 14**
తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాలను కేంద్రంగా చేసుకొని కమ్యూనిస్టు నాయకులు నైజాం నవాబ్ రజాకార్ల కు దొరలకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి ఎంతోమంది అమరులయ్యారు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. సాయుధ పోరాట వారోత్సవాలు భాగంగా తిరుమలాయపాలెం మండలం పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో కామ్రేడ్ చావా వెంకటేశ్వరరావు స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించిన అనంతరం సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ అధ్యక్షతన ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆయుధ తెలంగాణ పోరాటం ఎంతో ఉవ్వెత్తున జరిగిందని కొక్కిరేణి గ్రామానికి చెందిన పెద్ద చావా వెంకటేశ్వరావు రావూరి బుచ్చి రామయ్య ఆళ్ల సీతారామయ్య సారథ్యంలో రజాకర్లకు వ్యతిరేకంగా ఆయుధాలు పట్టి పోరాడిన చరిత్ర తిరుమలాయపాలెం మండలంలో కొక్కిరేణి పిండిప్రోలు తెట్టెలపాడు కాకర వాయి సుబ్లేడు రాజారం ఎర్రగడ్డ లతోపాటు పలు గ్రామాల్లో పదుల సంఖ్యలో తెలంగాణ పోరాటంలో రజాకార్ల చిత్ర హింసలతో వీర మరణం పొందారని ఆయన అన్నారు. ఇప్పుడు సాధించుకున్న తెలంగాణ కంటే ముందు సాయుధ తెలంగాణ పోరాటంలో రజాకారులైన నైజాం నవాబు పరిపాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారి నుంచి ప్రజల్ని కాపాడేందుకు ఎంతోమంది కమ్యూనిస్టు భావాలు కలిగిన వ్యక్తులు వీరమరణం పొందారని అన్నారు. ఇంత మహోన్నతమైన చరిత్ర భావి తరాలకు తెలియాలని అంతే పాలక ప్రభుత్వం కనువిప్పు కలిగించేందుకు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సాయుధ తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరిస్తుందని రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ మౌలానా జిల్లా కార్యవర్గ సభ్యులు దంతాల బాలరాజు తిరుమలాయ పాలెం మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ ఖమ్మం రూరల్ కార్యదర్శి రామ్మూర్తి నాయక్ తిరుమలాయపాలెం సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ ఇంటూరి వెంకటేశ్వరావు పల్లెల పెద్ద రాములు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి

**జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి**



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 14:** జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను ముగించుకొని సోమవారం రోజున గణేష్ నిమజ్జనం జరగనున్న సందర్భంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జమ్మికుంట పట్టణంలోని స్థానిక నాయిని చెరువు పై నిమజ్జనానికి మున్సిపల్ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని వినాయకుడి నిమజ్జనం రోజున ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమాలు చేసుకొని మధ్యాహ్నం నుండి మెయిన్ రోడ్డు మీదుగా నిమజ్జన ఘట్టాలకు తరలించాలని ఇట్టి సమయంలో మండపాల వద్ద నుండి వినాయకుడిని తరలించే క్రమంలో కరెంటు వైర్లు డిష్ వైర్లు తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ క్రమంలో ఏదైనా ఇబ్బంది జరిగితే సంబంధిత అధికారులకు లేదా 100 డయల్ చేయాలని వెంటనే సంబంధిత అధికారులు స్పందిస్తారని పట్టణ సీఐ వరగంటి రవి అన్నారు యువకులు నిమజ్జన సమయంలో మద్యం సేవించరాదని డిజె సౌండ్స్ లాంటి వాటికి ఎలాంటి అనుమతి లేదని అలా ఎవరైనా చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిమజ్జన సమయంలో చిన్న పిల్లలను చెరువులకు దూరంగా ఉంచాలని ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో నిమజ్జనాన్ని పూర్తిచేయాలని ప్రజలకు సూచించారు.

## పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 14:** మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద శనివారం అంగరంగ వైభవంగా పురోహితులు దేశి రాజ్ సంతోష్ మంత్రోచ్చారణ ల మధ్య కుంకుమ పూజలను కన్నుల పండువగా జరిపారు. ఈ సందర్భంగా మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలను చేశారు. ఇక్కడ నిర్వాహకులు సిరిపురం వినోద్ పోతు సురేష్ కొక్కుల నాగరాజ్ సిరిపురం రమేష్ సిరిపురం వసంత్ సంతోష్ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనం రోజున అల్లర్లు సృష్టిస్తే రౌడీషీట్ లు తెరుస్తాం

**మద్యం సేవించి వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనవద్దు**




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 14:** మెటీపల్లి సర్కిల్ పరిధిలో ఈ నెల 16 17 తేదీల్లో జరిగే వినాయక నిమజ్జనం సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే వారిపై రౌడీ షీట్లు తెరుస్తామని నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరగడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా రౌడీ షీటర్లు ఆటంకం కలిగించే వారితో పాటు డీజె నిర్వాహకులను తహశీల్దార్ ల ఎదుట బైండోవర్ చేస్తామని సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు . మెట్ పల్లి లో 96 మందిని మల్లాపూర్ లో 42 మంది ఇబ్రహీంపట్నం లో 37 మందిని బైండో వేర్ చేశామని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు కొత్తగా ఎవరైనా నిమజ్జనం రోజున అల్లర్లు చేసి ఆటంకం కలిగిస్తే వారిపై కూడా రౌడీ షీట్లు తెరుస్తామని రౌడీ షీట్ల తో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రశాంతంగా జరుపుకోవాలి. నిమజ్జనం మధ్యాహ్నం 12 గంటల నుంచి మొదలు పెట్టి రాత్రి 11గంటల లోపు ముగించాలి డీ జె నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ సౌండ్ బాక్సలు ఇవ్వవద్దు. ఒకవేళ ఇస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు వారిపై కేసులు పెడతామని అలాగే మద్యం షాపులు మూసివేయాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గ్రామాల్లో కూడా ఎక్కడైనా మద్యం అమ్మితే తీవ్ర మైన చర్యలు ఉంటాయని తెలిపారు
నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరగడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని దాదాపుగా ఒక వంద సీసీ కెమెరాలు అమర్చారు 150 మంది పోలీసులు మరొక 50 మంది స్పెషల్ పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారు ట్రాఫిక్ నిబంధనలు అయ్యప్ప గుడి వద్ద నుండి పాత బస్టాండ్ మీదుగా వట్టి వాగు వరకు వన్ వే ట్రాఫిక్ నిమజ్జనం దగ్గర ఇరువైపులా బారికేడ్లను అమర్చి ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించాలని ప్రజలు సంయమనం పాటించి ట్రాఫిక్ పోలీసులకు ఇబ్బంది కలగకుండా సహకరించాలని నిమజ్జనం జరుగు సమయంలో రోడ్డుకు నిమజ్జనం మొదలగు స్థలం నుండి నిమజ్జనం జరిగే స్థలం వరకు ఇరువైపులా షాపులను మూసివేయాలని వ్యాపారస్తులను కోరారు మెట్ పల్లి డిఎస్పీ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తామని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు

## యస్వీఆర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 14:** అడ్డ గూడూరు మండల కేంద్రంలో ఎస్వీఆర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదానం దాత విజయలక్ష్మి జువెలర్స్ మధురాం చౌదరి సుమన్ చౌదరి లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 14:** అడ్డ గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ మంత్రి ఆర్ దామోదర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వళ్లంభట్ల రవీందర్ రావు గూడేపు పాండు మాజీ ఎంపీటీసీ పెండేల భారతమ్మ గూడే పు నాగరాజు కడారి రమేష్ మారిశెట్టి మల్లేష్ రవీంద్ర చారి ఏనుగుతుల నాగరాజు సూరారం నవీన్ బండారి నవీన్ కన్నెబోయిన లింగస్వామి గండెల రవి ఇటికాల గణేష్ బండి మహేష్ బోడ పాండు గూడేపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి వై ఎస్ ఏ వినాయకునికి ఎస్సై ప్రత్యేక పూజలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి సెప్టెంబరు 14:** మెట్ పల్లి పట్టణంలో వై ఎస్ ఎ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా వినాయకునికి మెట్ పల్లి ఎస్సై చిరంజీవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఏ అధ్యక్షులు పూదరి శ్యామ్ గౌడ్ గీత కార్మిక సంఘ అధ్యక్షుడు పూదరి సుధాకర్ గౌడ్ అంగ రవి గుంటుక రవి మహాజన్ లవ్ కుమార్ దేవేందర్ గౌడ్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## సహస్ర అపార్ట్మెంట్ లో ఘనంగా కుంకుమార్చన పూజా కార్యక్రమాలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 14:** మెట్ పల్లి పట్టణంలోని సహస్ర అపార్ట్మెంట్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున సామూహిక కుంకుమార్చన వినాయకునికి విశేష ఫల అభిషేకం అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో మహిళలు ఇనుగుర్తి జయప్రద మంచాల జ్యోతి బాశెట్టి స్రవంతి మాధవి చకినం హరిత సంకు హేమలత సామ ఉమా కటకం అశ్విని సహస్ర అపార్ట్ మెంట్ ఉత్సవ కమిటీ సభ్యులు భోగ వేణుగోపాల్ ఇనుగుర్తి సత్యనారాయణ సంకు ఆనంద్ భీమేష్ మంచాల శివకుమార్ బాశెట్టి హరీష్ చకినం శశాంక్ సామ మారుతి గరిపెల్లి శ్రీను చకినం అమర్ నాథ్ దుల్చంద్ భాటియా చిలివేరి ఉదయ్ మహాజన్ నర్సింలు దొంతుల రాజకుమార్ దొంతుల శివకుమార్ రాంభూపాల్ రాగెళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

